


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్

సంగారెడ్డి

సిద్దిపేట
ఆదివారం 9 మార్చి 2025

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

✦ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి.

✦ సరిపడా మందుల నిల్వలు అందుబాటులో ఉండాలి.

✦ కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కొల్చారం మేజర్ న్యూస్...ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు, ఐపీ వార్డు, ఏఎన్సీ క్లినిక్ ను, సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు.అలాగే రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు? ఏం అయ్యింది? ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది? కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది? మందులు సమయానుగుణంగా వేస్తున్నారా? టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది? అని అడుగగా..



మిగతా 4లో

# అధికారుల్లో చలనం

## మిషన్ భగీరథ పైప్ లైన్‌కు మరమ్మత్తులు

## నేటి దినపత్రిక సూర్య వార్తకు స్పందించిన అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:గత మూడు రోజుల క్రితం బొల్లారం మున్సిపల్ 11వ వార్డు బీరప్ప బస్తీలో మిషన్ భగీరథ మంచి నీటి పైపు లీకేజీ పేరిట నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేవట్టారం. మున్సివల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, ఆర్వో టి.నర్సింలు ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది పైప్లైన్ లీకేజీ సమస్యను మరమ్మతులు నిర్వహించి బాగు చేశారు.సమస్య పరిష్కరిం చిన మున్సిపల్ అధికారులకు బీరప్ప బస్తీ11వ వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశా రు.కార్యక్రమంలో సూపర్వైజర్ శీను, మహేశ్వర్ రెడ్డి, సంప్ ఆపరేటర్ శ్రీహరి, స్థానికులు పాల్గొన్నారు.

## అశోక్ సింగల్ శిశు మందిర్ ఆశయం గొప్పది..

## విద్య వైద్యానికి కాంగ్రెస్ పెద్ద పీటం వేస్తుంది..

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





మిగతా 8లో

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి





మిగతా 5లో

# మహిళలపై దాడులను అరికట్టాలి

**- మహిళల సమానత్వం కొరకు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి - అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం**




దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాకలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లడుతూ 20వ శతాబ్దం ప్రారంభంలో క్రూరమైన దోపిడీ అమానవీయ పని పరిస్థితులకు సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా తమకూ ఓటు హక్కు కావాలనే డిమాండుతో మహిళా కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. జర్మన్ విప్లవకారిణి సోషలిస్ట్ నాయకురాలు క్లారా జెట్కిన్ ప్రతిపాదన ప్రకారం ఆగస్టు 1910లో డెన్మార్క్ లో కొపెన్ హగన్ లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ ఉమెన్స్ కాన్ఫరెన్స్ లొ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని నిర్ణయమైందని తెలిపారు. 1975 లో ఐక్యరాజ్యసమితి దీనిని అధికారికంగా గుర్తించటంతో అప్పటినుండి భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమైందని గుర్తు చేశారు. ప్రపంచంలో మహిళలకు మొదటిసారిగా ఓటు హక్కు రష్యన్ విప్లవం ఇచ్చిందని ఎనిమిది గంటల పని విధానం అనేక హక్కులు ఎర్రజెండా పోరాటం వలననే వచ్చాయని తెలిపారు. మహిళలకు సమానత్వం న్యాయం దోపిడీ వివక్ష హింస లేని జీవితం లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతున్నదని నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క సోషలిస్ట్ వర్గ దృక్పథాన్ని మరుగునపరచి వ్యాపార సంస్కృతి పెరుగుతోందని చారిత్రిక సందర్భాలను సామాజిక చైతన్యం కొరకు కాకుండా సంబరాలు జరుపుకునే సంస్కృతి పాలకులు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో మహిళలు చాలా దారుణమైన పరిస్థితుల మధ్య మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామిక మహిళల హక్కులపై వివక్ష,దాడులు విపరీతంగా పెరిగాయని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని అన్నారు. కేంద్ర స్కిములలో పనిచేస్తున్న అంగన్వాడి ఆశ,మధ్యాహ్నం భోజనం జాతీయ ఆరోగ్య మిషన్ మొదలైన కేంద్ర పథకాలలో పనిచేసే కార్మికులలో అత్యధికలు మహిళలే వీరిని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించట్లేదు,కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. భారతదేశంలో మహిళలు పిల్లలపై రోజురోజుకు హింస ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులాంతర మతాంతర



పెళ్లిళ్లు చేసుకున్న యువతి యువకులపై పరువు హత్యలు పెరిగాయని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 12 గంటల పని విధానాన్ని ముందుకు తేవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో 75% కూడా మహిళల అక్షరాస్యత పెరగకపోవడం శోచనీయమన్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల కొరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ నాయకులు సాదిక్ నాగరాణి భాగ్యలక్ష్మి ,శామల చంద్రకళ శారద భారతి లత శోభ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప్ రెడ్డి నీతి మాలిన రాజకీయాలు మానుకో...

*- ఆర్ అండ్ ఆర్ కాలనీ ని ఆసియాలోనే అద్భుతంగా నిర్మించామని ఎన్నికల సమయంలో 3 డి వీడియోలు తీసి ప్రచారం చేసుకున్నారు మీ అద్భుతమైన టౌన్ షిప్ లో స్మశాన వాటిక, కబస్తాన్ కట్టలేకపోయారు*

*- ఆర్ అండ్ ఆర్ కాలనీ పేరిట కోట్లు దండుకున్న బిఆర్ఎస్ నేతలు*

*- పాపపు సొమ్ములో నీవు కూడా భాగస్వామియేనని మర్చిపోకు*

*- నిర్వాసితుల ఉసురు కెసిఆర్ కు తప్పకుండా తగులుతుంది*

*- సర్వం కోల్పోయిన త్యాగధనులతో రాజకీయాలు సిగ్గుచేటు*

*- తన అనుచరులకు డబ్బు, ప్లాట్లు దోచిపెట్టిన మాజీ మంత్రి హరీష్, ప్రతాప్ రెడ్డి*

*- నీకు దమ్ముంటే కేసీఆర్ ను బయటకు రమ్మను, ఫాంహౌజ్ ముందు ధర్నా చెయ్యి*

*- రవాణ, ఇతర సహాయం పేరిట మంజూరైన నిధులు ఏమయ్యాయి..?*

*-మీడియా సమావేశంలో నిర్వాసితులు, కాంగ్రెస్ నేతల ఆగ్రహం*

గజ్వేల్ మేదర్ న్యూస్ : బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డికి గజ్వేల్ ప్రజలు మూడు సార్లు బుద్ధి చెప్పినా సిగ్గు తెచ్చుకోకుండా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్వం కోల్పోయిన ఆర్అండ్ఆర్ కాలనీ బాధితులలో కలిసి వారు మాట్లాడారు. మల్లన్న సాగర్ నిర్మాణం పేరిట ఏడు గ్రామాల ప్రజలను కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, వారి తాబేదార్ ప్రతాప్ రెడ్డి నిలువునా మోసం చేసి అనుచరులకు నిబంధనలకు విరుద్ధంగా వందల కొలది ప్లాట్లు, రూ కోట్ల నగదు దోచుపెట్టినట్లు విమర్శించారు. కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో స్వయంగా మాజీ మంత్రి హరీష్ రావు ప్రతి ఇంటికి రవాణ, ఇతర ఖర్చుల కింద రూ 50 వేలు ఇచ్చినట్లు ప్రకటించగా, మరి ఆ నిధులు ఏమయ్యాయని, ఎవరికి దోచిపెట్టారని నిలదీశారు. ముఖ్యంగా నిర్వాసిత గ్రామాలలో బాధితులకు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ నేతలు అక్రమంగా స్థలాలు కబ్జా చేసినట్లు ఆరోపించారు. కనీసం గుడి, బడి, స్మశాన వాటిక, కబ్రిస్తాన్ లకు సైతం స్థలాలు మిగలకుండా కాజేసిన నీ అనుచరులను ముందు నిలదీయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ అండతోనే అవినీతి, అక్రమాలకు పాల్పడగా, నిలదీసిన పలువురిని హత్య చేసేందుకు సైతం కుట్రలు పన్నిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా గజ్వేల్





ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణలోని బాధితులను ఆదుకుంటామని హామీ ఇవ్వగా, అధికారం కోల్పోయాక కల్లబొల్లి మాటలతో బాధిత కుటుంబాలను రెచ్చగొట్టడం సిగ్గుచేటని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇండ్ల పంపిణీ పేరిట రాజకీయం చేసిన ప్రతాప్ రెడ్డి మరి వారికి ఇండ్లు ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు. లాటరీ పద్ధతిన లబ్ధిదారులను గుర్తించిన అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ప్రతాపరెడ్డి కొంతమంది కౌన్సిలర్ల అండతో ఆ లిస్టును తొక్కి పెట్టి మున్సిపల్ లో రాజకీయం చేసింది ఇంకా గజ్వేల్ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పదేళ్లపాటు కేసీఆర్ హరీష్ రావులతో అంటగాగిన ప్రతాపరెడ్డి ప్రస్తుతం ఆ నెపాన్ని కాంగ్రెస్ పై నెట్టడం ఆయన నీతిమాలిన రాజకీయాలకు అద్దం పడుతుందని విమర్శించారు. అయితే స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ కాకుండా ప్రతాప్ రెడ్డి మాట్లాడడం తగదని, దమ్ముంటే కేసీఆర్ ను బయటకు లాగాలని, సెక్రటేరియట్ కాకుండా ముందు కాకుండా కేసీఆర్ ఫా%శీ% హౌజ్ ముందు ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు, మున్సిపల్ పరిధిలోని పేదలు ప్రతాప్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి యాదయ్య మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ నాయకులు కుట్ల లక్ష్మారెడ్డి నక్క రాముడు గౌడ్ అంజి యాదవ్ జూపల్లి లక్ష్మన్ జహీర్ జహగిర్ దప్పు గణేష్ అందిపూర్ బలగౌడ్ దయల యాదగిరి శ్రవణ్ అరుణ్ ఆర్ అండ్ ఆర్ కాలనీ నాయకులు ఉపేందర్ ప్రమోద్ పిట్ల శ్రీను రాములు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షురాలిని సన్మానించిన పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ని శనివారం పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.. మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ బుగుడాల కృష్ణ భూషణం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాజిపల్లిలో ఉచిత వైద్య శిబిరం




జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపాలిటీ కాజిపల్లి కి చెందిన తాజా మాజీ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ, తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నేడు శుభకర ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నట్లు చిట్ల సత్యనారాయణ, ఆకుల భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాజిపల్లి గ్రామస్తులు, చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు నాణ్యమైన వైద్య సేవలను ఈ శిబిరం ద్వారా నిపులైణా వైద్య బృందంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ సంబంధించినటువంటి టేనా వుమెన్ పవర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి మహిళల యొక్క కృషిని ప్రతి ఒక్కరు గుర్తుచేసుకున్నారు. వివిధ రంగాల్లో వారు చేస్తున్న సేవలకు పలువురు వక్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్ని రంగాలలో సమానంగా ఎదుగుతున్న మహిళలు




కొండాపూర్ మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్లేపల్లి గ్రామపంచాయతీ లో మహిళా గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం లో మహిళా సమస్యలు వాటి పరిష్కారం గురించి చర్చించారు. గ్రూపులో తీసుకొనే లోన్లు సమయానికి కట్టాలి అని చెప్పరు లోన్ తీసుకొన్న వారు వ్యాపారం చేసి అభివృద్ధి చెందాలి అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్ విఓ లీడర్స్ సత్య, విజయలక్ష్మి, కమలమ్మ, దేవమ్మ రాణి, అంగన్వాడీ టీచర్స్ లావణ్య మంజుల గ్రూప్ సభ్యులు స్వప్న, లక్ష్మి, మంజుల, సంగమ్మ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని శాంతినికేతన్ విద్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలిపటేల్ అరవిందశ్రీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కుల పరిరక్షణకు మహిళాల సంక్షేమానికి మహిళల రక్షణకు విధాల పథకాలు చేయబడుతూ ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నాయి. అదేవిధంగా మనము కూడా రాష్ట్ర, కేంద్ర అభివృద్ధికి పాలుపంచుకోవాలని అన్నారు. ఒక మహిళా చదువుకుంటే ఒక కుటుంబం చదువుకున్నట్లే ఆనాడు పెద్దలు అన్నారు. వాస్తవానికి విద్యారంగంలో అధిక శాతం మహిళా ఉపాధ్యాయులు ఉండటం మహిళా జాతికే గర్వకారణం అన్నారు. కాబట్టి అమ్మలాంటి ఓపిక తో ప్రతి విద్యార్థిని ప్రేమ ఆప్యాయత పెంచి విద్యా బోధన చేసి ఉత్తమ విద్యార్థులు తయారు చేయడానికి కృషి చేయాలన్నారు. సమాజంలో అన్ని రంగాల్లో కూడా




మహిళలు భాగస్వామ్యం కావడానికి ప్రస్తుతరణంలో చాలా అవకాశాలు ఉన్నాయి. మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి ఆలోచనతో మహిళలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 70.85% శాతానికి చేరిన ఆస్తి పన్ను వసూలు : మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను వసూలు ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. నిర్దేశించిన లక్ష్యాల మేరకు అధికార యంత్రాంగం బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూళ్లు చేపడుతున్నారు. శనివారం కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఇప్పటివరకు మున్సిపాలిటీలో 70. 85%శాతం పన్ను వసూళ్ల ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. మొండి బకాయి చెల్లింపుదారులకు రెడ్ నోటీసులు జారీ చేస్తూ ఆస్తులు జప్తు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. 100%శాతం లక్ష్యంగా పన్ను వసూళ్ల ప్రక్రియలో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. హుతామాకి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం శనివారం 8,16,0024 రూపాయలు ఆస్తి పన్ను చెక్కు రూపంలో చెల్లించినట్లు తెలిపారు. సి డి ఎం ఏ ఆదేశాల ప్రకారం యాక్సిస్ బ్యాంకు ద్వారా అదనంగా మరోపది అదనపు హ్యాండ్ మిషన్లు ఏర్పాటుచేసి జోరుగా పన్ను వసూళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఏడు శానిటేషన్ వాహనాలలో పన్ను కలెక్షన్లకు సంబంధించి ప్రచారాన్ని నిర్వహిస్తూ గడువు తేదీలోగా చెల్లించాలని సూచిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పన్ను చెల్లించేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సెలవు దినాల్లో కూడా మున్సిపల్ సిబ్బంది విధులకు హాజరై ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియలో పాల్గొంటున్నారని ఇప్పటివరకు నిర్దేశిత లక్ష్యం 16 కోట్ల 25 లక్షలకు గాను 11 కోట్ల 51 లక్షల ఆస్తి పన్ను వసూలు అయినట్లు తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం 23 రోజులే మిగిలి ఉంది కాబట్టి పరిశ్రమ యజమానులు, స్థానిక గృహ యజమానులు ప్రజలు ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాల్సిందిగా కోరారు. మొత్తం గాను 70.85% ఆస్తి పన్ను వసూలు చేశామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిరంతరం పన్ను వసూళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్వో నర్సింలు, మేనేజర్ మల్లికార్జున స్వామి, బిల్ కలెక్టర్లు, మైబల్లి ,పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బొల్లారంలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్కూల్ కరస్పాండెంట్, డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, విద్యార్థుల మాతృమూర్తులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలు ఉత్సాహభరితంగా సాగి, తల్లులు తమ క్రికెట్ ప్రతిభను ప్రదర్శించి అందరినీ అలరించారు. విజేతలకు బహుమతులను అందజేయడం ద్వారా వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ, "మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు. వారి సంక్షేమం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి" అని తెలిపారు. మహిళా దినోత్సవం మహత్తును వివరిస్తూ, తల్లుల ప్రేమ, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నట్లు చెప్పారు. ఈ వేడుకలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక క్రికెట్ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల మాతృమూర్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

# పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ బాక్సుల పంపిణీ

రామాయంపేట మేజర్ న్యూస్:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు రామాయంపేట పట్టణంలో ఉన్న మున్సిపల్ కార్యాలయం పని చేస్తున్న సీనియర్ మహిళ పరిశుద్ధ కార్మికురాలికి సన్మానం... అలాగే 18 మంది మహిళా పరిశుద్ధ కార్మికురాళ్ల కు వారి సేవలకు గుర్తింపుగా స్టీల్ టిఫిన్ బాక్స్ ల పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులను అందజేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దెమే యాదగిరి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అన్ని రకాల చర్య లు చేపడుతుందనీ తెలిపారు. గతంలో తాను కూడా వార్డు సభ్యునిగా, కౌన్సిలర్ గా ఉన్న సమయంలో పేదలకు సేవా కార్యక్రమం ద్వారా ఆదుకున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ



సభ్యుడు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ, వైద్య శిబిరాల నిర్వాహన చైర్మన్ దామోదర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మద్దెల సత్యం, మద్దెల రమేష్, పాతూరు సిద్ధ రాములు, దారం రమేష్, సతీష్ , మాధవ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపుల ఏర్పాటుపై..
## మెదక్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సమీక్ష



రామాయంపేట మేజర్ న్యూస్: జిల్లాలోనీ తూప్రాన్ మండలంలో ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణపై రెడ్క్రాస్ సొసైటీ జిల్లా శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సమావేశమైంది. ఈ మేరకు ఇండియన్ రెడ్ సొసైటీ సొసైటీ రాష్ట్ర నాయకుడు సింగం శ్రీనివాసరావు , జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తో రెండు గంటలపాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. సుమారు 8 లక్షల రూపాయల విలువైన ఖర్చుతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించారు. వి.ఎస్.టి సంస్థ సౌజన్యంతో తూప్రాన్ మండలంలోని మూడు గ్రామాలు ఎంచుకొని రెండు వేల మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించే వీలుగా ఈ శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దీమ్ యాదగిరి, మెట్టు యాదగిరి, మద్దెల రమేష్, మద్దెల సత్యం తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డినీ సన్మానించిన బిజెపి నాయకులు..



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి చిన్నమలై నీ శనివారం ఆయన నివాసంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ లు పుష్పగుచ్ఛం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కరీంనగర్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపొందడంతో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్.. బి జె వై ఎం మండల అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. భూషణం నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### -161 గజ్వేల్ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి..




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటి రాణించాలని 161 గజ్వేల్ ప్రాజెక్టు డైరెక్టర్ వై మాధవి అన్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం పెద్ద శంకరంపేట సమీపంలోని 161 వ జాతీయ రహదారి కార్యాలయంలో పలువురు మహిళ ఉద్యోగులను శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో రెసిడెన్స్ ఇంజనీర్ మహమ్మద్ రహమాన్.. మొయినుద్దీన్.. కిరణ్ క్యూబ్ హైవే సిబ్బంది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

పేట లో మహిళా దినోత్సవ వేడుకలు..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్ లో శనివారం పేట ఎస్సై శంకర్.. పోలీస్ సిబ్బంది మహిళ ఏఎస్ఐ సునీత.. కానిస్టేబుళ్లు జ్యోతి అంజలి లను శాలువాలతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

శ్రీ సరస్వతి శిశు మందిర్ లో పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాతాజీ లను ప్రధానాచార్యులు వీరప్ప.. ఆచార్య బృందం జైహింద్ రెడ్డి శ్రీనివాస్.. లక్ష్మీనారాయణలు శాలువాలతో సన్మానించారు.

# జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో మెదక్ అవుట్డోర్ స్టేడియం నందు జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద హాజరై విద్యార్థులతో సరదాగా ఫుట్బాల్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఆమె మాట్లాడుతూ మహిళలు సాధించిన విజయాలు – వారికి ఉన్న అడ్డంకులు, అనుభవిస్తున్న సమస్యలు వాటి పరిష్కారం ఆలోచించడానికి ఏర్పాటు చేసే కార్యక్రమమే ఈ మహిళా దినోత్సవం అన్నారు. ఇక్కడున్న క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చేసారి మరింతమంది క్రీడాకారులు





జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. భవిష్యత్తులో ఏం సాధించాలనే విషయమై మీకంటూ ఒక కలల పుస్తకాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీ కాళ్ళ మీద మీరు నిలబడే లాగా మీకంటూ ఒక వ్యక్తిత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మీ ఆర్థిక మరియు భావ స్వాతంత్రం మీ చేతుల్లో ఉండేలాగా మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గర్వపడాలి. మీ మీద నిర్ణయాధికారం స్వేచ్ఛ మీకు ఇవ్వగలగాలి ఆ రకమైన స్థాయికి మీరు ఎదగాలని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ గారి సహకారంతో బేటి బచావో – బేటి పడావో కార్యక్రమంలో అన్ని క్రీడలలో జాతీయస్థాయిలో రాణించిన జిల్లా క్రీడాకారులకు(బాలికలు మరియు మహిళలలకు) స్పోర్ట్స్ కిట్స్ అందజేశామన్నారు. చేగుంట, నర్సాపూర్, తూప్రాన్, మనోహరాబాద్, కౌడిపల్లి, మెదక్ మరియు పాపన్నపేట మండలాల నుండి సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, ఫుట్బాల్, క్రికెట్, జిమ్నాస్టిక్స్, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలలో మెదక్ జిల్లా తరఫున ఎంపికై జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రావీణ్యం కనబడుచారన్నారు. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ గారి సహకారంతో ఫుట్బాల్ క్రీడాకారులు నిత్యం శిక్షణ పొందడానికి ఇప్పటికే 8 టిప్పర్ల ఇసుకను ఫుట్బాల్ గ్రౌండ్లో వేయడం జరిగిందన్నారు. తద్వారా ఫుట్బాల్ ఆడేందుకు క్రీడాకారులకు అనుకూలంగా ఉంటుందన్నారుఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం (స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ) జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోష, నిర్వాహకులు మెదక్ ఫుట్బాల్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, వినయ్ సభ్యులు రామచందర్, ప్రశాంత్ ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ బాధ్యులు గోపాల్ గౌడ్, బాలకృష్ణ రామ్ చందర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, శ్యాం సుందర్ శర్మ, మహిపాల్, రాజేందర్, డ్నా నరేష్, శ్యామ్, దేవేందర్ రెడ్డి, గోవర్ధన్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ మరియు ఉపాధ్యక్షులు ఎం ఎల్ ఎన్ రెడ్డి శిక్షకులు ప్రకాష్ మరియు స్టేడియం బాధ్యులు సాయిబాబ పాల్గొన్నారు.







# మద్యానికి బానిసై మరణించిన వ్యక్తి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన ఎరుకలసుధాకర్ తండ్రి పెంటయ్య వయసు 56 సంవత్సరాలు ఎరుకల వృత్తివ్యవసాయం గ్రామము చిన్నగనాపూర్ మండల్ కొల్చారం మద్యానికి బానిసై ప్రతిరోజు తాగి ఇంట్లోకి వచ్చి గొడవ పడేవాడు రెండు రోజుల క్రితం తన కుటుంబ సభ్యులు మృతుడికి మద్యం తాగవద్దు అని చెప్పగా వినకుండా రోజు మద్యం కు డబ్బులు ఇవ్వమని తన భార్య మంజులతో గొడవ పడేవాడు అదే మాదిరిగా శుక్రవారం రోజున తేది 07.03 .2025 నాడు ఉదయం 10:30 గంటలకు మద్యం తాగడానికి మంజుల డబ్బులు ఇవ్వనందున ఇంట్లో నుండి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదు అదే రోజు రాత్రి 9:30 గంటల సమయంలో ఎరుకల పోచయ్య సమాచారం మేరకు మృతుడగు సుధాకర్ రంగంపేట గ్రామంలో గల వైన్స్ కు ఎదురుగా ఉన్న ఫర్టిలైజర్ షాప్ పక్కన చనిపోయి ఉన్నాడని తెలుపగా తన కుటుంబ సభ్యులు అందరూ వెళ్లి చూడగా మృతుడు చనిపోయి ఉన్నాడు మృతుని పక్కనే ఆఫీసర్ ఛాయిస్ విస్కీ బాటిల్ తాగినట్టు గుర్తించి మృతుడు అట్టి మధ్యము ఎక్కువ తాగడం వలన చనిపోయినట్లు మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# టార్గెట్ కు మించి పరిష్కరించ బడ్డ కేసులు : పోలీస్ కమీషనర్.అనురాధ

**- 3073 కేసులు పరిష్కారం - కోర్టు విచారణలో ఉన్న ఐపిసి 307 కేసులు- డ్రంక్ అండ్ డ్రైవ్, ఏం వి యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 2747-బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరియు తదితర కేసులు 19**



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడ్డాయని పోలీసు కమిషనర్ అనురాధ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి కృషి రాష్ట్రంలో పదవ స్థానంలో నిలిచినందుకు జిల్లా పోలీస్ అధికారులను సిబ్బందిని కమిషనర్ అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్ఐ నరసింహారావు త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

***(మొదటి పేజి తరువాయి)*** ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో



జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు. తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలని, ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్, పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలొద్దు రైతులకు నీళ్లివ్వండి

## ● కరువును ఎదుర్కొనేందుకే కాళేశ్వరం. ఎండిన పంటలను పరిశీలించిన మాజీమంత్రి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల:–తపస్ పల్లి రిజర్వాయర్లలోకి నీటిని విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి నిమ్మ రాజారెడ్డి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. నిఖిల్ రెడ్డి శనివారం మండలంలోని ఆకునూరు గ్రామంలో ఎండిన వరి పొలాలను రైతులతో కలిసి పొలాల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఓదార్చారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. పంటలను నమ్ముకున్న రైతుకు కన్నీరే మిగులుతుంన్నాయని పంట పొలాలకు నీరు లేక ఎండుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లందకా రైతులు గోస పడుతున్నాప్పటికి నాయకులు పట్టించుకోరా అని ప్రశ్నించారు. రాజకీయాలొద్దు.. రైతులకు నీళ్లువ్వండి' అని నిఖిల్ రెడ్డి కోరారు. ఎనాడు ఇలాంటి కష్టాలు చూడలేదని పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా పంటలు ఎండిపోయి మూడు నెలల్లోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలు ఎండుతుంటే పశువులను మేపుతున్నా నాయకులకు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ధ్వజమెత్తారు. ఇలాంటి కరువును ఎదుర్కొనేందుకే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసారని నిఖిల్ రెడ్డి తెలిపారు. ఇంత మంచి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచన చేయాలనీ సూచించారు. లేదంటే ముందు ముందు సాగు, తాగునీటికి కూడా ప్రజలు ఇబ్బందిపడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రైతుల గోడు పట్టించుకుని తపస్ పల్లి రిజర్వాయర్లలోకి నీటిని విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని నిఖిల్ రెడ్డి వేడుకున్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి మహిళలకు ఆట పోటీలు మరియు సంగీతం మరియు నృత్యాల పోటీలను నిర్వహించిన నా,ఖేడ్ ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి మరియు వారి సోదరులు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి విచ్చేసిన మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, నేను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా, ఏ రంగాలలోనైనా ముందుండాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు, మహిళలు ఇంటి గౌరవాన్ని కాపాడుతారని, ముఖ్యంగా మహిళలు విద్య పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించి మంచి ఉన్నత స్థాయి-ంలో ఎదగాలని వారు అన్నారు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఒక గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్నారన్నారు, మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలను ఇచ్చి మహిళలకు ఉపాధి అవకాశం కల్పించాలని మా ప్రభుత్వ ఉద్దేశం, మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం ఎమ్మెల్యే ఆట పోటీల్లో గెలుపొందిన మహిళల అందరికీ బహుమతులను ప్రధానం చేశారు అనంతరం మహిళా దినోత్సవానికి విచ్చేసిన మహిళలందరికీ ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మహిళలు అందరూ మహిళల పట్ల ఇంత శ్రద్ధతో ఇంత







అభిమానంతో నారాయణఖేడ్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు ఏ నాయకుడు చేయలేని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేసినందుకు ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి మా మహిళాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, దారం శంకర్ సెట్ మాజీ కౌన్సిలర్లు, నాయకులు రమేష్ చౌహాన్, న్యాయవాది సంగన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివ రాథోడ్ శ్రీకాంత్ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు స్వప్న, పల్లవి పరుశురాం సంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులురాలు వాణి మరియు వివిధ మండలాల ఎంఈఓ లు, వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల సేవలను కొనియాడిన డిపో మేనేజర్.సుఖేందర్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సిద్దిపేట మరియు దుబ్బాక డిపోల మహిళా ఉ ద్యోగుస్తులతో సిద్దిపేట డిపోలో శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని స్థానిక డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుప నైనది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ





డిగ్రీ కళాశాల ప్రొఫెసర్/కవిత్రి సువర్ణ చే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ మహిళా శక్తి యొక్క గొప్పతనం,మహిళల విజయంలో పురుషుని పాత్ర మరియు మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్త పట్ల తెలియజేశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ సంస్థలో మహిళా ఉద్యోగులు చేస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా మంచి ఆరోగ్యంతో కుటుంబాన్ని మరియు ఉద్యోగాన్ని చక్కగా నిర్వర్తించడానికి కృషి చేయాలని అన్నారు .మహిళ ఉ ద్యోగస్తుల శ్రమ,కుటుంబంలో వారు పోషిస్తున్న పాత్రను అసిస్టెంట్ మేనేజర్ మహేశ్వరి మాట్లాడుతూ తెలిపారు. ఎంతో ధైర్యంగా ఉద్యోగం చేస్తూ ముందుకు సాగాలని, ఉద్యోగంలో/పనిలో నిజాయితీ ఉంటే ఫలితం అనేది దానంతట అదే వస్తుందని అన్నారు.. అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన సిద్దిపేట మరియు దుబ్బాక మహిళా కార్మికులకు,ఈ సంవత్సరం రిటైర్డ్ కాబోతున్న ఒక మహిళ కార్మికురాలికి,ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేస్తూ ఆర్టీసీని ఆదరిస్తున్న ఇద్దరు మహిళా ప్రయాణీకులు స్రవంతి, చంద్రకళ కు మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన టీమ్ డ్రైవర్ల బాలకిషన్, వెంకటయ్య సతీమణులకు డిపో మేనేజర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీరు రంజిత్ కుమార్ ,దుబ్బాక ఇంచార్జ్ కనక లక్ష్మీ ,సూపర్వైజర్లు మరియు మహిళ కార్మికులు పాల్గొన్నారు.

# మహిళా గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల పరిధిలోని బాదాల్ గావ్ గ్రామంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా మహిళా మనులందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మహిళలు అన్ని రంగంలో అభివృద్ధి చెందాలి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి మహిళల కోసం అన్ని రంగాల్లో వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు, ఇప్పుడున్న కాలంలో చాలావరకు బాల్యవివాహాలు తగ్గయని, ప్రతి ఒక్కరూ పిల్లలకు తప్పకుండా కనీసం డిగ్రీ పూర్తి అయ్యే వరకు వివాహాలు చెయ్యద్దు అయితే వాళ్లకు సమాజంలో ఎలా అభివృద్ధి చెందాలని మరియు వారికి పుట్టబోయే పిల్లలకు కూడా ఎంతో కొంత విద్య పట్ల సహాయం చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా లో మన నారాయణఖేడ్ నియోజకవర్గంనికి అందులో బాదల్ గావ్ గ్రామానికి ఉత్తమ మహిళల గ్రామంగా ఎన్నుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందనీ ఇది జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో మరియు దేశస్థాయిలో ఈ గ్రామానికి మరింత పేరు రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే



అన్నారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండలాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాజీ సర్పంచ్లు దిగాంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి చైర్మన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, దత్తు రెడ్డి, విజయ్ కుమార్, నింగప్ప పాటిల్ ప్రభు కృష్ణ అమృత్ తుకారాం పవన్ మరియు గ్రామ మహిళా మణులందరూ, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ఆర్థిక సహాయం అందజేత



తొగుట, మేజర్ న్యూస్ : గత కొంత కాలంగా అనారోగ్యం సమస్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన పయ్యావుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున తొగుట నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం. 1100 రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పయ్యావుల శ్రీనివాస్, తొగుట గ్రామ అధ్యక్షులు పయ్యావుల కరుణాకర్, ఉపాధ్యక్షుడు పయ్యావుల సురేష్, సిద్దిపేట జిల్లా సహాయ ప్రధాన కార్యదర్శులు దుర్వాసన హరీష్, పయ్యావుల సాయికిరణ్, తొగుట గ్రామ నాయి బ్రాహ్మణులు అనిల్, శంకర్ ,అశోక్ ,రాజు, కిష్టయ్య ,వెంకటేష్, రాములు, సురేష్, అజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు మేతగా మారిన వరి పంట



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన కాజా ఇదాయతుల్ల సిద్ధిక్ అనే రైతు ఆరు ఎకరాల వరి పొలం సాగు చేసినారు. వేసవి కాలం ప్రారంభమై భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్ బావులు ఎండిపోయి సాగునీరు అందక మూడు ఎకరాల వరి పంట కాస్త పశువులకు మేతగా మారిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో రిజర్వాయర్ ఉండి కూడా తమకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఆరుగాలం కష్టం చేసి అప్పులు తెచ్చిపెట్టబడులు పెడితే సాగునీరు అందక మూడు ఎకరాల పొలం ఎండిపోయి పశువులను మేపుతున్నట్లు తెలిపారు. దీంతో సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టపోయామని రైతు వాపోయాడు. ఎండిపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించిన చేర్యాల సిఐ శ్రీను




చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కేంద్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా చేర్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ప్రొబిషనర్ ఎస్ఐ సమత, సిబ్బంది మంజుల, కవిత లను శాలువాతో ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చేర్యాల సిఐ శ్రీను. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరేందర్, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్ శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామ సభలు నిర్వహించి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మద్దూర్ లో మహిళలచే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అమ్మలేని జీవితం శూన్యం అని మహిళలు ప్రతి రంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ స్టువర్ట్ సన్, మాజీ ఎంపిటిసి బొప్ప కనకమ్మ నాగయ్య, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ యాకమ్మ, దుర్గలత, జ్యోతి, నిర్మల, ఆశా కార్యకర్తలు ఎల్లమ్మ, శోభ, మంజుల, యశోద కవిత, గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మేజర్ న్యూస్,నంగునూర్: మండల కేంద్రమైన నంగునూరు గ్రామానికి చెందిన కోల నర్సింలు గౌడ్, మహేశ్వరి దంపతులు తమ కుమార్తె వివాహ పత్రికలను ఇటీవల బంధువులకు ఇచ్చేందుకు వెళ్తుండగా మోటార్ సైకిల్ పై నుండి మహేశ్వరి ప్రమాదవశాత్తు కింద పడటంతో మృతి చెందింది. నర్సింలు గౌడ్ బాల్య మిత్రులు లక్కపల్లి నర్సింలు, అప్పీసు నర్సింలు, దేవులపల్లి భూమయ్య, బాల రాజు, రాగీరు రవీందర్, మల్లేశం కలసి శనివారం రూ. 14 వేల ఆర్థిక సాయం అందచేశారు. కుటుంబానికి అండగా ఉంటామని నర్సింలు గౌడ్ కు భరోసా ఇచ్చారు.

## తూప్రాన్ అంగన్వాడీ కేంద్రం 7 లో ఘనంగా మహిళా దినోత్సవం



తూప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 7వ అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ టీచర్ ఇందిర ఆధ్వర్యంలో శనివారం ఉదయం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 7వ అంగన్వాడీ కేంద్రం లో మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఇందిర మాట్లాడుతూ మహిళా దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. బాలిక చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం భాగుపడ్తుందని, బాలికల చదువు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమాజంలో మహిళల పాత్ర కీలకము



కొండాపూర్ మేజర్ న్యూస్:– పరిధిలోని ఎదురుగూడెం మధిర గ్రామములో అంతర్జాతీయ మహిళా సందర్భంగా మహిళా రైతులను శాలువతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాజయ్య మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగ మహిళలు అనేవారు చాలా చైతన్యవంతురాలని అనేకమంది స్వతంత్ర ఉద్యమంలో కూడా మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని అన్నారు ప్రతి ఒక్క మహిళ కూడా పురుషులతో సమానంగా ప్రతి రంగంలో కూడా ముందుండాలని సమాజం పట్ల సేవ గుణం ఉండాలి అని అన్నారు మహిళలు చేస్తున్నటువంటి ప్రతి పనిలో వ్యవసాయ రంగాలలో ఉద్యోగాలలో వ్యాపారస్తులలో ఉన్నతమైన పదవులలో ఉండాలని కోరారు చిన్నప్పటినుండి మహిళలు చైతన్యవంతం వైపు అడుగు వేయగల ని కోరారు. మహిళలు లేకపోతే ఈ సృష్టి లేదా అని మహిళలని సమాజంలో గౌరవించాలి అని కోరారు మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని ప్రతి ఒక్కరూ ముందుండాలని నిరూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు యేసు రత్నం రైతు మహిళలు బి పద్మ పి శాంతమ్మ పేట లక్ష్మి కర్ణమ్మ మల్లేశ్వరి దీనమ్మ దీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ పెద్ద చెరువు కట్టపైగంగమ్మ గుడి లైట్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ లో గంగమ్మ గుడి లైట్ల దొంగతనం తూప్రాన్ పెద్ద చెరువు కట్ట పైన ఉన్నటువంటి గంగమ్మ తల్లి దేవాలయం గుడిని అలంకరించినటువంటి లైట్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినారు గతంలో ఎవరైతే పాత దొంగలు ఉంటారు వాళ్ళు తీసినట్టు అనుమానం గతంలో కూడా అమ్మవారి ఉండి మరియు కొన్ని వెండి సామాగ్రి దొంగతనం జరిగిందని గంగపుత్ర సభ్యులు సంఘ అధ్యక్షులు గడప దేవేందర్. ఏరువా శ్రీనివాస్ ఎరా బోయిన బిక్షపతి . నర్సింగరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని లింగాపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి, విజయ ల ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించాలని సృష్టికి మూలం అమ్మ అని అన్నారు. మహిళల యొక్క ప్రాముఖ్యత పై మహిళలు పడే కష్టాలపై అవగాహన కల్పించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు బాలింతలు మహిళలు అంగన్వాడి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలల ఆరోగ్యంతోనే కుటుంబ భద్రత

## -పయనీర్ ర్ సీడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం -పాల్గొన్న ఎస్సై అపూర్వ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష




సిద్ధిపేటరూరల్,మేజర్ : మహిళలల ఆరోగ్యంతోనే కుటుంబం భద్రంగా ఉంటుందని ఎస్ఐ అపూర్వ రెడ్డి గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలో ని బుస్సాపూర్ గ్రామంలో పయనీర్ సీడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా లోహిత్ సాయి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ అమిరి శెట్టి ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ శిరీష మహిళల ఆరోగ్య సమస్యలు గురించి వివరించారు. అనంతరం ఎస్సై అప్ప రెడ్డి మాట్లాడుతూ మహిళలు తక్కువనే ఆలోచన లేకుండా అన్నింటిలో నేను సమానం అన్నీ చేయగలను అని ముందుకు వెళ్లాలని అప్పుడే మన కలలు నిజమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పరమేశ్వరి,డాక్టర్ శ్వేత, పంచాయతీ కార్యదర్శి సునైన రాణి ,అంగన్వాడి టీచర్ కవిత, సి ఏ బాలమణి,హాస్పిటల్ మేనేజర్ చంద్రశేఖర్, పైనిర్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి అశోక్ రెడ్డి , ఎం డి ఆర్ మద్దూరి నరేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మహిళలను ఘనంగా సన్మానించిన సురేందర్



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : బిహెచ్ ఈ ఎల్ మనం గ్రూప్ తరఫున పారిశుద్ధ్య కాంట్రాక్ట్ మహిళా కార్మికులకు సన్మానం చేయడం జరిగింది ముఖ్య అతిథిగా టౌన్షిప్ ఏజీఎం సూరణ్ ప్రసాద్ చేతుల మీదుగా సంపాదించి బహుమతిని అందజేయడం జరిగింది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కేకులు కట్ చేసి సూరం ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు మనం గ్రూప్ అడ్మిన్ సురేందర్ సభ్యులు నరేందర్ కొడాలి సురేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం లోని తన నివాసం లో డివిజన్ లోని మహిళాలతో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మహిళా దినోత్సవం జరుపుకున్నారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతూ అత్యున్నత ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ తల్లిగా, సోదరిగా, భార్యగా కుటుంబంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.మహిళా దినోత్సవం సందర్భంగా పాటల తో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో గత కెసిఆర్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని,నేడు మహిళలు ధైర్యంగా బయట తిరగాటనికి షీ టీమ్ లు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని పేర్కొన్నారు.అలాగే స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది అని అన్నారు.వారి తో మహిళా బి.ఆర్.ఏస్ డివిజన్ నాయకురాలు,మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్వాన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

కంది మేజర్ న్యూస్.సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని గృహ కార్మికుల కోసం మేడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మానఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ సహకారంతో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న . మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళ శక్తి స్వరూపిణి అని, మహిళలేనిదే సృష్టి అసాధ్యమని అన్నారు. ప్రతి ఇంట్లో మహిళ ఓపిక, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దుతుందని, మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళా రక్షణ కోసం అమలులో ఉన్న గృహ హింస నిరోధక చట్టం, 100 హెల్ప్లైన్, భరోసా, సఖీ, నిర్భయ వంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గృహ కార్మికుల సంక్షేమం కోసం ఈఎస్ఐ , పిఎఫ్ , డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వంటి పథకాల అమలు కోసం ప్రభుత్వం దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు.సామెల్ ఎమ్మెన్నార్ మెడికల్ మేనేజర్ మాట్లాడుతూ, గృహ కార్మికుల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు అవసరమైన సర్జరీలు కూడా చేయడానికి తమ ఆసుపత్రి సిద్ధంగా ఉందని తెలిపారు.

ఈ వేడుకలో గృహ కార్మికులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని, తమ హక్కుల సాధన కోసం ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్నారు:మధుసూదన్ రెడ్డి –మేడ్వాన్ డైరెక్టర్ స్వప్న – మేడ్వాన్ కోఆర్డినేటర్ మహాజీబ్ – పార్కర్ కోఆర్డినేటర్ 105 మంది గృహ కార్మికులుఈ కార్యక్రమం మహిళా సాధికారతకు గొప్ప ఉదాహరణగా నిలిచింది.









# చేర్యాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్ లో మహిళా కాంగ్రెస్ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించిన కృష్ణమూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు కృష్ణమూర్తి




రామచంద్రపురం మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, రామచంద్రాపురం హెచ్ఐజి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా సమితి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో కె కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ మరియు సీనియర్ బిజెపి నాయకులు కే కృష్ణమూర్తి చారి గారు తన ఫౌండేషన్ తరపున పలువురు స్త్రీమూర్తులకు సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి విచ్చేయడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డిడిఎంఎస్ అధ్యక్షురాలు కాత్యాయని గారికి, సెక్రటరీ దాక్షాయిని గారికి మరియు ఆర్గనైజింగ్ కమిటీ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, పద్మ దేవేందర్ రెడ్డి, సుజాత, అనిత మరియు పెద్ద ఎత్తున విచ్చేసిన మహిళా సమితి సభ్యులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు చెప్పంటం జరిగింది.

# రైతు వేదికలో మహిళా దినోత్సవం వేడుకలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం కుకునూరుపల్లి రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు.మండల ఆర్యవైశ్య మహాసభ మహిళావిభాగం,ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు మరియు 100 మంది మహిళలకు ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమానికి జిల్లా వైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు నవీన్ కుమార్,పిన్ఆర్, ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ హాజరై సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ మాతృమూర్తులు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళల యొక్క గొప్పతనం గురించి మహిళలు యొక్క జీవనశైలి వారి యొక్క ఔన్నత్యము వారు చేస్తున్న సేవలు ఆత్మధైర్యం సమాజంలో వారికున్న గొప్పతనం గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఉప్పల రాజు,ఉప్పల పాండు,గంగిశెట్టి పాండురంగం,గంగిశెట్టి శ్రీనివాస్,వాసవి క్లబ్ మహిళ అధ్యక్షురాలు స్రవంతి రమ్య,స్వరూప, పులరాజు,శివ,రాజ్ కుమార్,రఘువీర్.తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ రికార్డు సృష్టించిన పంజాల కార్తిక

## కలామ్స్ వరల్డ్ రికార్డ్ వారి గుర్తింపు




రాయపోల్, మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లాలోని రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న పంజాల కార్తిక అనే అమ్మాయి మార్చ్ 8,2025 న చెన్నై , తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ఆవర్తన పట్టికలలోని 118 మూలకాలను 8 సెకండ్ల 85 మిల్లీ సెకండ్స్ లలో చెప్పి ప్రపంచ రికార్డును సృష్టించిందని ఈ విషయాన్ని కలామ్స్ వరల్డ్ రికార్డ్స్ వారు గుర్తించారని బేగంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అంజి రెడ్డి గారు తెలియజేశారు. విద్యార్థి కార్తిక ను మరియు గైడ్ ఉపాధ్యాయులు శ్రీ కొల్కూరు భాస్కర్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## లోకల్ వాహనాలకు మినహాయింపు ఇవ్వాలి
## తూప్రాన్ టోల్ ప్లాజా మేనేజర్ కు బిజెపి వినతి పత్రం



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్, మనోహరబాధ్ మండలాల లోకల్ వాహనాలకు టోల్ ఫీజ్ లేకుండా మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తూప్రాన్ టోల్ ప్లాజా మేనేజర్ కు బిజెపి ఆధ్వర్యంలో లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. స్థానిక వాహనాలకు టోల్ ఫీజులకు సంబంధించి గత కొంత కాలంగా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఆ సమస్యను బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్ తూప్రాన్ టోల్ ప్లాజా మేనేజర్ యాకబ్ కు అధికారిక వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి తూప్రాన్ మరియు చుట్టుపక్కల గ్రామాల నివాసితులకు చెందిన వాహనాలను టోల్ ఛార్జీల నుండి మినహా యించాలని జానకిరామ్ గౌడ్
మేనేజర్ తో జరిగిన చర్చల్లో వివరించారు. లోకల్ వాహనాలు ప్రధానంగా స్థానిక ప్రాంతంలోనే నడుస్తున్నందున, టోల్ ఫీజులు విధించడం వల్ల స్థానిక నివాసితులపై అనవసరమైన ఆర్థిక భారం పడుతుందని ఆయన వాదించారు. స్థానిక వాహనాలకు టోల్ మినహాయింపు అంశం చాలా కాలంగా అపరిష్కృతంగా ఉంది. చాలా మంది స్థానిక నివాసితులు మరియు ప్రయాణికులు తమ సొంత ప్రాంతంలో ప్రయాణించేటప్పుడు అయ్యే అదనపు ఖర్చులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అభ్యర్థనను తీవ్రంగా పరిగణించి తూప్రాన్ మరియు మండల వాహనాలను టోల్ చెల్లించకుండానే ప్రయాణించడానికి అనుమతించే వ్యవస్థను అమలు చేయాలని జానకిరామ్ గౌడ్ టోల్ ప్లాజా యాజమాన్యాన్ని కోరారు. స్థానిక నివాసితులు మరియు రవాణా నిర్వాహకులు ఈ చొరవను స్వాగతించారు. టోల్ ప్లాజా అధికారుల నుండి అనుకూలమైన ప్రతిస్పందన లభిస్తుందని ఆశిస్తున్నారు. రాబోయే రోజుల్లో పరిష్కారాలు ఉంటాయని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అసెంబ్లీ కన్వీర్ రామ్మోహన్ గౌడ్, జిల్లా నాయకులు తాటి విట్టల్, మాజీ మండల అధ్యక్షుడు రాముని గారి మహేష్ గౌడ్, కార్తీక్ గౌడ్, రాస్మల్ల వెంకట్, సంతోష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి




మునిపల్లి మేజర్ న్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొనీ ఓ వ్యక్తి మృతి చెందిన చెందిన సంఘటన లింగంపల్లి గ్రామ శివారులో శనివారం నాడు చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి మునిపల్లి రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జార్కండ్ రాష్ట్రానికి చెందిన జాగ్రు మంజీ (47) అనే వ్యక్తి లేబర్ పని చేసుకునేందుకు గత మూడు రోజుల క్రితం మన పల్లి మండలానికి వచ్చి లింగంపల్లి గ్రామంలో నివాసం ఉంటూ జీవిస్తున్నాడు. అయితే శనివారం తెల్లవారు జామున జాగ్రు మంచి నడుచుకుంటూ లింగంపల్లి గ్రామ శివారులో గల జాతీయ రహదారిపై వెళ్తున్న క్రమంలో రెడ్డి ల్యాబ్ స్థలం వద్దకు రాగానే ఏదో గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో మృతదేహాన్ని చూడకపోవడంతో వాహనాలు మొత్తం జాగరుతో శరీర భాగాలన్నీ ముక్కలు ముక్కలుగా అయ్యాయి. ఝూర ండ్ రాష్ట్రానికి చెందిన దీపక్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు.

## సిద్దిపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు



సిద్దిపేట:మేజర్ న్యూస్:అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక 19వ వార్డులో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు స్థానిక మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు.స్థానిక కౌన్సిలర్ గ్యాదరి రవీందర్ తో కలిసి కాలనీ ప్రజలతో ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం సిద్దిపేట పట్టణంలోని గణేష్ నగర్ స్పైస్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు.ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుందీ.తదనంతరం విద్యార్థులు చేసిన 108 రకాల వంటకాలతో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్లను



పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆడవారు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు విహరిస్తారని మన పెద్దలు చెప్పారని గుర్తు చేశారు.మారుతున్న కాలంతో పాటు మహిళలు అన్ని రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని అతివలు ఎందులో తక్కువ కాదంటూ తమ ప్రతిభను కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు.పురుషులతో సమానంగా మహిళలు నేడు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని కొని యాడారు.విద్యార్థులు ఫోన్ లను ప్రక్కనబెట్టి చదువుపై శ్రద్ధ చూపేలా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.తల్లిదండ్రులు ఇండ్లలో పిల్లలపై స్త్రీ,పురుష బేధాలు చూపకూడదని అందరిని సమానంగా చూడాలని చెప్పారు.ప్రతి పురుషుడి విజయం వెనుక కచ్చితంగా మహిళ ఉంటుందని అలాగే ప్రతి మహిళ విజయం వెనుక పురుషుడి సహకారం ఎంతగానో ఉంటుందని ఆమె అన్నారు.పాఠశాల మహిళా ఉపాధ్యాయులను మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు సన్మానించారు.కాటం శోభారాణి రఘురాం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,ఉపాధ్యాయులు రవి,స్థానిక నాయకులు సాయన్న గారి లిఖిత్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ప్రతాపరెడ్డితోనే చేర్యాల మండల గ్రామాలు అభివృద్ధి

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల:- డిసిసి అధ్యక్షుడు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ గారితో చేర్యాల మండలం పై ప్రత్యేక దృష్టి పెట్టి కలెక్టర్ గారితో మాట్లాడి మా గ్రామం కడవేర్గు మరియు నాలుగు గ్రామాల చిరకాల సమస్యగా ఉన్న కడవేర్గు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసిన ఘనత కేవలం కొమ్మూరికే దక్కుతుంది అని మండల కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల వినీత్ , తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ అదేవిధంగా నాలుగు విడతలుగా చేర్యాల మండలానికి దాదాపు 8 కోట్లు రూపాయలు మంజూరు చేయించి అదేవిధంగా కడవేర్గు గ్రామానికి సిసి అండ్ డ్రైనేజ్ లకు నిధులు సంవత్సర కాలంలోనే 30 లక్షల రూపాయలు మంజూరు చేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గారికి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ గారికి గారికి రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి చేర్యాల మండలం కడవేర్గు గ్రామ ప్రజల వైపు నుండి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా.

## ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డిస్క్ ప్రారంభం



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల కోసం మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల- కోసం ఫీజు -చెల్లింపుతో 25% రాయితీ కల్పిస్తూ జీవో జారీ చేసింది- ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. చివరి తేదీ మార్చి 31 లోపు చెల్లించిన వారికి మాత్రమే ఈ అవకాశం-ఉంటుందన్నారు. శనివారం నాడు 104 ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ ఫీజు చెల్లించారని అధికారులు తెలిపారు.
మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రజలు ఎల్ఆర్ఎస్ ను-సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి అనంతమైనది - మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: మహిళా దినోత్సవం సందర్భంగా సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, అంగన్వాడి ఆయలకు, ఏఎన్ఎం లకు, డ్వాక్రా గ్రూపు మహిళలకు, సీఏ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సూరా మాధవరెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ ఆమె శక్తియుక్తులు అపారం, ఆమె ఓ ప్రేరణ, ఓ లాలన, ఆమె లేకుంటే ఈ సృష్టి లేదు. దానికి గమ్యం, గమనం లేదు. మనిషికి జీవం, జీవితమే లేదు. ఆమే లేకుంటే అంతా శూన్యం, అందుకే ఆమెకు శతకోటి వందనాలు. అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదురైనా, ఎవరో వచ్చి సాయం చేస్తారని ఎదురుచూడడం లేదు. ఆకాశం, అవకాశాల్లో సగంగా అంటూ ముందంజలో దూసుకుపోతున్న స్త్రీమూర్తులెందరో. వంట గదికే ఆమెను అంకితం చేయొద్దని, వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి. రమేష్, సురా సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మఠం కరుణాకర్, తలారి ప్రకాష్, ధనుంజయ్, తలారి దేవశ్యం, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.